


## వైసీపీ పాలనలో దళితులకు రక్షణ కరువు




**నెల్లూరు,డిసెంబరు17 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో వైసీపీ పాలనలో దళితులకు రక్షణ కరువైందని జనసేన జిల్లా అద్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక వైకాపా జిల్లా ప్రధానకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన దళితబిడ్డ హత్య ఉదంతంలో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు బెయిలుపై విడుదలై రావటం, వైకాపా నాయులు సంబరాలు, ఊరేగింపులు, సన్మానాలు చేయటం సిగ్గుచేటన్నారు. వైకాపా నాయకుల ఆలోచన శక్తి ఎలా ఉందో ఈ ఉదంతాన్ని చూచేస్తే అర్ధమౌతుందన్నారు. ముఖ్యమంత్రి అధికారం చేపట్టన నాటినుండి రాష్ట్రంలో దళితులపై దాడులు నానాటికి పెరిగిపోతున్నాయని ఆరోపించారు. దళితుడిని చంపి ఆ మృతేదేహాన్ని వాళ్ల ఇంటి ముందు పడవేసి వెల్లిన ఎమ్మెల్సీ అనంతబాబును ప్రభుత్వం కాపాడే యత్నం చేసు_ందన్నారు. దీనిని తమ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లాలో కూడా ధళితులపై దాడులు పెరిగిపోతున్నా అపే నాధుడే కరువయ్యారన్నారు.కావలిలో చేపలు పట్టుకుని నివశించే కుటుంబాన్ని స్థానిక వైకాపా నాయకులు అడ్డుకుని వారి జీవనోపాదిని లేకుండా చేశారని దీంతో ఆ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. కందుకూరులోకూడా మరో వైకాపా నాయుకుడు దళిత కుటుంబాన్ని ఆత్మహత్యకు పాల్పడేలా ప్రేరేపించిందని దుయ్యట్టారు. ఇటువంటి హత్యారాజకీయాలకు ముగింపు పలకాలన్నారు. అనంతరం జిలా ఉపాద్యాక్షులు బద్దిపూడి సుధీర్ మాట్లాడుతు జెలు నుండి విడుదలైన అనంతబాబు ను వైకాపా నాయకులు సన్మానించటం ప్రజాస్వామన్యనికే మచ్చ అన్నారు. రానున్న రోజుల్లో నేరస్తుకు కటిన శిక్షలు పడతాయని ఆశాబావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలువాయి సుధీర్, సురేష్, సావిత్రి, విజయలక్ష్మి, ఆలియా, మదన్, పవన్,వరకుమార్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వెరిబొట్లపల్లి దారుణహత్య

**కలువాయి డిసెంబర్ 17 ప్రభాతవార్త** కలువాయి మండలంలోని వెరిబొట్లపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి డీజల్పోసి కాల్చివేసిన సంఘటన గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు ఈవిషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రాపూరు సిఐ నాగమల్లేశ్వరరావు,కలువాయి ఎస్ఐ ఎన్ ప్రభాకర్లు పరిశీలన అనంతరం గుర్తుతెలియని వ్యక్తులు ఈ దుర్ఘటనకు పాలుపడినట్లు సిఐ తెలిపారు.మృతదేహానికి సంబంధించి పలు గుర్తులను తెలియజేశారు. ముఖభాగం అంతా పూర్తిగా కాలిపోవడంతో గుర్తుపట్టలేక పోతున్నట్లు పోలీసులు తెలిపారు.విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## ఎఐటియుసీ, సిఐటియు కార్మికుల ఘర్షణ

**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని సిఐటియు(సిపియం), ఎఐటియుసి(సిపిఐ) కార్మిక సంఘాల కార్మికుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ శనివారం కావలి వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేయడం జరిగింది. పోలీసులు ఇరువర్గాలకు చెందిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేశారు. సిపియం, సిపిఐ పార్టీలకు చెందిన సంఘాల కార్మికులు గొడవలు పడి పోలీస్ స్టేషన్ను ఆశ్రయించడంతో చర్చనీయాంశమైంది.

## ఓవెల్ పాఠశాలలో ఘనంగా సైన్స్ లాంచర్-2 కార్యక్రమం



**నెల్లూరు,డిసెంబరు17 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్లో గల ఓవెల్ ఇంగ్లీషుమీడియం పాఠశాల ప్రధాన శాఖలో 2022-2023 సంవత్సరానికి సంబందించి శనివారం సైన్స్ లాంచర్-2 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల అధినేత ఆర్.వేణు, సిఈఓ ఆర్.ప్రమీల లు ముఖ్యఅతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత వేణుమాట్లాడుతు విద్యార్లుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తేసేందుకు ఇటువంటి సైన్స్ లాంచర్స్ ఉపకరిస్తాయన్నారు. నేటి భాలలే రేపటి దేశ భవిష్యత్ నిర్ధేశకులని వారిలోని సృజనాత్మకతను చిన్నతనంనుండే ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్ధులకు ఉత్తమమైన విద్యను అందించటంతోపాటూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర వాటిలో్ల శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. సిఈఓ ప్రమీల మాట్లాడుతు తమ విద్యాసంస ్థల్లో విద్యార్ధులకు సైన్స్ పై మక్కువ పెరిగేలా చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. దాదాపు 524మంది నమూనాలతో తమ విద్యార్ధులు ఈ సైన్స్ లాంచర్ను నిర్వహించటం గర వ్కారణమన్నారు. ఈ సైన్స్ లాంచర్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నమూనాలను జిల్లాస్థాయి పోటీలకు పంపించటం జరుగుతుందన్నారు. తమ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇటువంటి కార యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు కృషిచేస్తామని ఆమె తెలిపారు. ఈ కార యక్రమంలో జిఎం మహదేవ్, డిజిఎం శ్రీనివాస్, ఎజిఎం ఎం.సు బ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు రఫీ, ఉప ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, మీనాక్షి, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడి పై పాకిస్తాన్ వాఖ్యలు అనుచితం

**మర్రిపాడు,డిసెంబర్17ప్రభాతవార్త:**భారత ప్రధాని నరేంద్రమోడిపై పాకిస్తాన్ విదేశాంగమంత్రి బిల్వాల్ బుట్టో జర్కారీ చేసిన అనుచితలను వాఖ్యలు మర్రిపాడు మండల బిజెపి అధ్యక్షుడు కంది మల్లిఖార్జునరెడ్డి తీవ్రంగా ఖండించారు. బిన్లాడిన్ లాంటి తీవ్ర వాదులకు పాకిస్తాన్ ఆశ్రమం ఇవ్వడమేకాక ప్రపంచంలో ని ఉగ్రవాదులకు నిలయమైనదని , సరిహద్దు తీవ్ర వాదాన్ని ప్రోత్సహించే దేశం పాకిస్తాన్ అన్నారు . నూయార్క్లో యుఎస్ సెక్యూరిటి కౌన్సిల్లో భారత ప్రధానిపై పాకిస్తాన్ చేసిన ఈ వాఖ్యలను ప్రతి భారతీయుడు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు.

## మాజీ ఎంపి డాక్టర్ చింతమోహన్ పర్యటన



**కలువాయి డిసెంబర్ 17 ప్రభాతవార్త** భారత్జోడోయాత్రలో భాగంగా మండలంలో కాంగ్రెస్ ఇంటింటి పర్యటన కార్యక్రమాన్ని శనివారం మాజీ ఎంపి డాక్టర్ చింతమోహన్ ఈకార యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మండలంలోని చింతలాత మ్రకూరు బ్రాహ్మణపల్లి వెంకటరెడ్డిపల్లి తోపుగుంట ఎస్ఇ కాలనీలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గాందీజి కలలు కన్న గ్రామ స్వరాజ్య వ్యవస్దను వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందని అన్నారు.గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని ఈ సందర్బంగా ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ మండలాద్యక్షులు చిన్నయ్య,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఉలవపాడు, డిసెంబరు 17, ప్రభాతవార్త** ఇళ్ల మంజూరైన లబ్దిదారుల ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి తెలిపారు.

శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగనన్న గృహనిర్మాణాలను త్వరిగతిన నిర్మించుకునేలా లబ్దిదారులను చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహశీల్దార్, హౌసింగ్ ఏఈ, ఏపీఎం తదితర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## జీజీహెచ్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నెల్లూరు డిసెంబర్ 17,ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పీర్ఎడ్యుకేటర్, సపోర్టర్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్ధులు 28లోగా దరఖాస్తులు చేసుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ ఒ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు ఎంపికైన వారికి రూ.10 వేలు గౌరవేతనం అందచేయబడునని పేర్కొన్నారు. విజయవాడ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి ఉత్తర్వులు ఈ నియామకాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు ఎస్పీఎస్నెల్లూరు. ఏపీ.జీవొవి.ఇన్/నోటీసు/రిక్రూట్మెంట్ అనే వెబ్సైట్ను పరిశీలించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఈ నెల 19, 28వ తేదీ, సాయంత్రం 5గంటలలోపు రిజిస్టర్ పోస్టు ద్వారా కాని నేరుగా కాని సూపరింటెండెంట్ కార్యాలయంలో అందచేయాలన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని విధంగా వ్యవసాయ రంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలు అమలు చేస్తూ రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్చైర్మన్ ఎం.వి.ఎస్. నాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వ్యవసాయ అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాలతో ముఖాముఖి చర్చా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్చైర్మన్ నాగిరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ను ఏర్పాటు చేయగా, మరలా ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తానే చైర్మన్గా రాష్ట్ర అగ్రి మిషన్ను నెలకొల్పారన్నారు. రైతులు, అధికారులు, ప్రభుత్వానికి మధ్య అవినాభావ సంబంధం నెలకొల్పడమే లక్ష్యంగా అగ్రి మిషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాలు నేటితో పూర్తయ్యాయని, రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే రైతులు సూచించిన అన్ని సమస్యలను ముఖ్యమంత్రి పరిష్కారం చూపే యోచనలో ఉన్నారన్నారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న ఈ క్రాప్ను దేశమంతా చేపట్టాలని ప్రధానమంత్రి పేర్కొనడం, మన రైతు భరోసా కేంద్రాలను ఇతర రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు సందర్శించడం, సచివాలయ వ్యవస్థను ఐఏఎస్ల శిక్షణా కార్యక్రమాల్లో ప్రస్తావించడం మన ముఖ్యమంత్రి పనితీరుకు నిదర్శనమన్నారు. నవరత్నాల ద్వారా పారదర్శకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 95 శాతానికి పైగా రైతులకు అందుతున్నాయన్నారు. నక్రమ విద్యుత్ను అరికట్టడంలో భాగంగానే రైతుకు ఎక్కడా నష్టం వాటిల్లకుండా మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వమే ఈ బిల్లును చెల్లిస్తుందన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలు, అసత్య ప్రచారాలు నమ్మొద్దని రైతులకు సూచించారు. అలాగే ఇటీవల సంభవించిన మాండూస్ తుఫాను నష్టాలను పూర్తి స్థాయిలో అంచనా వేసి నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఉదారంగా ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి కాటా కూలి, రవాణా ఖర్చులు కూడా అందిస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే నిబద్ధతతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. జెడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ తన పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేరుస్తూ రైతాంగానికి అన్ని విధాలా అండగా ఉంటున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆనందంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల్లో చదువుకున్న యువకులను సహాయకులుగా నియమించి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అంబటి రాంబాబు సహాయ సహకారంతో రైతాంగానికి సకాలంలో సాగునీటి ఇబ్బందులు లేకుండా అందిస్తున్నామన్నారు. అలాగే జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా భూముల రీ సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతుందని, దీంతో ఎటువంటి వివాదాలు లేకుండా గ్రామ స్థాయిలోనే డిజిటల్ భూ రికార్డులు అందుబాటులోకి వచ్చి రైతులకు పూర్తి హక్కులు కల్పించబడుతాయన్నారు. జిల్లాలో 118 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని ప్రకటించిన కలెక్టర్ ఇటువంటి మంచి వ్యవస్థను తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మాండూస్ తుఫాను నష్టాన్ని వారంలో పూర్తి చేసి రైతు భరోసా కేంద్రాల్లో సోషల్ ఆడిట్ కోసం జాబితాను ప్రచురించి 80 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఇన్పుట్ సబ్సిడీని అందజేస్తామన్నారు. అనంతరం తుఫాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.

తొలుత వ్యవసాయ, ఉద్యానవన, మైక్రో ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం, పశు సంవర్ధక, మత్స్యశాఖ, సామాజిక అటవీ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను క్లుప్తంగా వివరించారు.

అనంతరం ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న రైతులు అనేక విషయాలను అగ్రి మిషన్ చైర్మన్ నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా మత్స్య పశు సంవర్ధక జేడీలు నాగేశ్వరరావు, మహేశ్వరుడు, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, జెడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దొడ్డంరెడ్డి నిరంజన్బాబు, టుబాకో బోర్డు సభ్యులు మారెడ్డి సుబ్బారెడ్డి, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు



**చేజర్ల,డిసెంబర్16ప్రభాతవార్త:** ఆదూరుపల్లిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు. ఆదూరుపల్లి గ్రామదేవత ఆదూరమ్మతల్లి గుడికి వెనుకభాగంలో ఉన్న అటవీప్రాంతంలో ఈ తవ్వకాలను చేపట్టారు. ఈ ప్రదేశంలో కొంత భాగానికి ఫెన్సింగ్ కూడా వేసి గత కొంతకాలంగా పూజలు నిర్వహిస్తుండేవారు. రెండురోజుల క్రితం రాత్రి సమయంలో జెసిబితో ఈప్రాంతంలో తవ్వకాలు చేపట్టారు. జీవాల కాపర్లు పరిశీలించి గ్రామంలో తెలియజేయడంతో గ్రామస్తులంతా వెళ్ళి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. గుంటలు తీసి వాటిని పూడ్చివేసినట్లు ఆనవాళ్ళు కన్పిస్తున్నాయి. అటవీశాఖ, పోలీసు అధికారులకు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు. గుప్తనిధుల వేటకోసం ఎంతోమంది అప్పుల పాలు కావడంతోపాటు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. అయిన్పటికీ పలు ప్రాంతాల్లో గుప్త నిధుల కోసం వేటాడడం ఆపడంలేదు .

# స్కైమార్షల్ ఆర్ట్స్ పోటీలను ప్రారంభించిన మేయర్ స్రవంతి



**నెల్లూరు,డిసెంబరు17 ప్రభాతవార్త-విద్య** స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన అంతర్జిల్లాల బాలబాలికల స్కైమార్షల్ ఆర్ట్స్ పోటీలను కార్పోరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు 66వ రాష్ట్రస్థాయి క్రీడలను నగరంలో నిర్వహించటం అభినందీయమన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. రూరల్ ఎమ్మెల్యేల కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి తన సొంత నిధులతో రూరల్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలకు క్రికెట్, వాలీబాల్, కిట్లను అందించి క్రీడలను ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. క్రీడా కారులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాదారణమని ఓడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. ఈ పోటీలో విజయం సాధించిన క్రీడాకారులు రానున్న రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో కూడా రాణించాలని కోరారు. క్రీడల్లో రాణించే వారు అన్నీ రంగాల్లో చురుగ్గా ఉంటారని విద్యార్ధులకు చదువుతోపాటూ క్రీడల్లో కూడా ప్రోత్సహించాల్సిన బాద్యత అందరిపై ఉందన్నారు. క్రీడలతో శారీరక మానశిక శాంతన చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరిముల్లా, వూగూరు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న వరి సేద్యం.. డ్రమ్ముతో యాతలు



**మనుబోలు, డిసెంబరు 17 ప్రభాతవార్త** వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు రూపొందుకుంటున్నాయి. వరి సాగులో అనేక పద్దతులున్నాయి. వ్యవసాయం చేసే కొన్ని రాష్ట్రాల్లో అనేక పద్దతులు అవలంభిస్తున్నారు. ఒకప్పుడు మన రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం వున్న వరి వంగడాల నుండి డెల్టా వరకు అభివృద్ది చెందింది. అలాగే రైతులు వరి సేద్యం చేస్తున్న సంగతి అందరికి తెలిసిందే. 40 సంవత్సరాల క్రితం ఇసనకూర అనే వరి వంగడం సాగు చేసేవాళ్ల రైతులు.అప్పట్లో వర్షాలు తక్కువ. జలాశయాలు వుండేవి కావు. పూర్తిగా ఇప్పుడు వ్యవసాయంలో ఆధునిక పద్దతులు వచ్చేశాయి. తెలుగుగంగ, సోమశిల జలాశయాల్లో పుష్కలంగా నీళ్ల వున్నాయి. కండలేరు బండేపల్లి కింద కొత్తరకం రబీ సేద్యంపైన రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. డ్రమ్ము సహాయంతో వరి విత్తనాలు పొలంలో వేయడం అక్కడక్కడ రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. పిడూరు గ్రామంలో ఇద్దరు రైతులు ప్రయోగాత్మకంగా ఈ డ్రమ్ము యాత సాగు చేశారు. సహజంగా పొలంలో విత్తనాల గింజలు నానబెట్టి చల్లి కూలీలు సాయంతో 20 రోజుల తర్వాత నారు పెరికి నాట్లు వేయడం అనాదిగా రైతులు చేస్తున్న సేద్యం. ఇందుకు ఎకరాకి 4 వేల నుండి 5 వేల రూపాయలు నాట్లకు రైతులు ఖర్చు చేస్తున్నారు. ప్రతి ఏటా వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కూలీల డిమాండ్ పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో కొత్తగా రైతులు డ్రమ్ము ఏతపైన ఆసక్తి చూపిస్తున్నారు. మెరక పొలాల్లో ఈ సేద్యం చేయచ్చని రైతులు చెబుతున్నారు.ఈ డ్రమ్ము ఏతలోఒక ఎకరాకు 12 కేజిలు ధాన్యం సరిపోతుంది. మెరక పొలాలలో మాత్రమే ఈ డ్రమ్ము ఏత వేస్తే ఎకరాకు మూడు పుట్లు దిగుబడి వస్తుందని సాగు చేసిన రైతులు తెలిపారు.డ్రమ్ము ఏత మొలకెత్తిన తర్వాత కలుపు పట్టకుండా మందు పిచికారి చేస్తే తర్వాత వరి ఏపుగా పెరుగుతోందని రైతు ఆవుల రమేష్ తెలిపారు. ఎక్కువగా షుగర్ లెస్ పంట వేయడానికి ఈ డ్రమ్ము సైతం బాగా దోహదపడుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం జట్ల కొండూరు సత్రం, మడమనూరు అక్కంపేటలో ఈ డ్రమ్ము మీద సేద్యం చేస్తున్నారు. అక్కంపేటలో రమేష్ అనే రైతు డ్రమ్ము ఏత వేస్తుంటే చూసిన అనేక మంది రైతులు ఆశ్చర్యంగా తిలకించడం విశేషం. విభిన్నంగా కనిపిస్తున్న డ్రమ్ము ఏత చుట్టుపక్కల రైతులు ఆసక్తిగా పరిశీలించడం విశేషం. షుగర్ లెస్ వరి సేద్యం ఖర్చు తక్కువతో రాబడి వస్తుందని మండల వ్యవసాయాధికారి ఎస్కె జకీర్ తెలిపారు.

# జగనన్న కాలనీ నిర్మాణ పనులు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత ఆదేశించారు. హౌసింగ్డే కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లేఅవుట్ను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్దిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లేఅవుట్ల నిర్మాణ పనుల్లో పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తిస్తూ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్, విద్యుదీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్దిదారులకు గృహాలను కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ విభాగం అధికారులు, సచివాలయం కార్యదర్శులు, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి



**సైదాపురం, డిసెంబరు 17, పభాతవార్త:** ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఆన్‌లైన్ రుణ యాప్‌లపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని సైదాపురం ఎస్ఐ ఎం.ఉమాశంకర్ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో సచివాలయ మహిళా పోలీసులకు శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో సైబర్ నేరాలు, ఫేక్ లోన్ యాప్‌లపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఫేక్ లోన్ యాప్‌లపై కాల్ సెంటర్ వారు ఎవరైనా ఇబ్బందులు పెడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాల్లో కోడిపందేలు, పేకాటలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొబైల్‌లో దిశా యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సమాజంలో జరుగుతున్న మోసాలపై ప్రజలకు మహిళా పోలీసులు అవగాహన కల్పించాలని తెలిపారు.

## కంప్యూటర్ సాంకేతికతపై మరింత అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, డిసెంబరు 17 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ యుగంలో వస్తున్న సాంకేతికత, డిజిటల్ వినియోగంపై మరింత అవగాహన పెంచుకోవాలని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 9,10 తరగతుల విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, డిజిటల్ ఆర్థిక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ యుగంలో అంతర్జాతీయ స్థాయిలో అన్ని రంగాల్లో ఇంటర్నెట్ అనుసంధానం చేయబడిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంప్యూటర్ నైపుణ్యాలు , డిజిటల నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతల్లో బాగంగా ఏర్పాటు చేసపిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జుల్ఫికర్ ఆలీ మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు నిర్వహించిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, అధ్యాపకులు ఉన్నారు.

## రాష్ట్రంలో వైసిపి రౌడీయిజం పేట్రేగిపోతోంది



**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి నేతల రౌడీయిజం పేట్రేగిపోతోందని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి దుయ్యబట్టారు. టిడిపి నేతల కార్లు, కార్యాలయాలను ధ్వంసం చేయడాన్ని ఆమె తీవ్ర స్థాయిలో ఖండించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ఆమె ప్రశ్నించారు. నిరసన తెలపడం నేరమా అని ఆమె వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టిడిపి ఇన్‌చార్జ్ బ్రహ్మారెడ్డిని తక్షణం బేషరతుగా విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గూండా గిరి పరాకాష్టకు చేరిందన్నారు. ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి నేతలపై వైసిపి రౌడీలు దాడులకు పాల్పడటం అరాచక పాలనకు నిదర్శనమన్నారు. దాడి చేసిన వైసిపి గూండాలను వదిలేసి పోలీసులు టిడిపి కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయడం, మాచర్ల టిడిపి ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల వైసిపికి కొమ్ముకాయడమేనన్నారు. టిడిపి వర్గీయుల కార్లు తగులబెట్టి దాడులకు పాల్పడిన వైసిపి గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి దగ్గరుండి టిడిపి కార్యాలయంపై దాడి చేశారన్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం దుర్మార్గమన్నారు. టిడిపి సానుభూతిపరుల షాపులను కూడా తగులబెట్టారన్నారు. వైసిపి గూండా గిరితో మాచర్లను మూడున్నరేళ్లుగా చేతిలో పెట్టుకున్నారన్నారు. ప్రజల నుండి తిరుగుబాటు మొదలవడంతో విధ్వంసాలకు దిగారన్నారు. బ్రహ్మారెడ్డికి చిన్నపాటి అపాయం కలిగినా చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరికలు చేశారు. వైసిపి ప్రభుత్వం ఇక రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనని ఆమె హెచ్చరించారు.

## కార్మిక నేతలపై దౌర్జన్యం చేస్తున్న శానిటరీ ఇన్స్‌పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త:** వీధి రౌడీలా వ్యవహరిస్తున్న శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావుపై వెంటనే చర్యలు చేపట్టాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో శనివారం కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.కె.రెహనాబేగం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రిలు మాట్లాడారు. ఈ నెల 16వ తేది కమిషనర్ నిర్వహించిన సమావేశ అనంతరం 4వ డివిజన్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావు సిఐటియు నాయకుడు పసుపులేటి పెంచలయ్యపై దురుసుగా ప్రవర్తిస్తూ మాట్లాడటం చాలా దుర్మార్గమన్నారు. కార్మికుల అభ్యున్నతి కోసం పోరాడుతున్న కార్మిక సంఘ నాయకులపై దౌర్జన్యానికి పాల్పడటం ఏమిటని వారు ప్రశ్నించారు. సాక్షాత్తు మున్సిపల్ కమిషనర్ ముందే దురుసుగా ప్రవర్తించడం దారుణమన్నారు. కార్మికుల పట్ల వేధింపులకు గురి చేస్తున్న ఈ శానిటరీ ఇన్స్‌పెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, యర్రంశెట్టి కృష్ణమోహన్, పెంచల నరసింహం, కె.చెన్నయ్య, యూనియన్ నాయకులు ఎస్.కె.షానవాజ్, తురక శీనయ్య, ఆనందరావు, బిరదల మహేష్, కావలి ఏసు, మహిళా నాయకులు పరుసు చిన్నమ్మ, రాజ్యలక్ష్మి, జ్యోతి, కార్మికులు పాల్గొన్నారు.

## నెర్నూరుకు ఎమ్మెల్యే రాక నేడే

**చేజర్ల, డిసెంబర్16ప్రభాతవార్త:** చేజర్ల మండలం నెర్నూరు పంచాయతీలో ఆదివారం జరగనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొంటారని ఆయన కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇప్పటికే గ్రామంలోని సమస్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు .ఆదివారం గ్రామంలోని సమస్యలు పరిష్కారమయ్యాయా లేదా అన్న విషయమై అధికారులతో సమీక్షించనున్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు సమీక్షా సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు .

## ఐసీఐసీఐ ఫౌండేషన్ ద్వారా మొక్కలు పంపిణీ



**సైదాపురం, డిసెంబరు 17, పభాతవార్త:** మండల పరిధిలోని చాగణం గ్రామంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచు ఇండ్ల పెంచలయ్య ద్వారా రైతులకు కొబ్బరి, మామిడి మొక్కలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీఐసీఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా మండలంలో ఇప్పటివరకు 12వేల కొబ్బరి మొక్కలు, 9500 మామిడి మొక్కలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలపూడి సుబ్బారెడ్డి, గోపురం చంద్రశేఖర్‌రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు స్వరూప, ఫౌండేషన్ సిబ్బంది మస్తానయ్య, మస్తానమ్మ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులకు కోట్లలో ఎగవేసిన వారిపై చర్యలు చేపట్టాలి




**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త:** సామాన్యులకు రుణ సౌకర్యం కల్పించాలంటే బ్యాంక్ అధికారులు సవాలక్ష ఆంక్షలు పెట్టడం, ఒక నెల కట్టకపోయినా అధిక వడ్డీలు వేసి వేధించే బ్యాంక్ అధికారులకు వేల కోట్ల రూపాయలు రుణాలు తీసుకొని ఎగవేసే వారిపై ఎందుకు చర్యలు చేపట్టరని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బోగోలు మండలం సిఆర్‌పాళెం దగ్గర ఒక కంపెనీ భూములు చూపించి సముద్రంలో బ్రిడ్జి కడతామని బ్యాంకులలో పది వేల కోట్ల రూపాయలు రుణాలు తీసుకొని ఎగగొట్టినా బ్యాంక్ అధికారులు స్పందించడం లేదన్నారు. అలాగే జువ్వలదిన్నె దగ్గర బ్లుగోల్డ్ కంపెనీ కోట్ల రూపాయలు రుణాలు తీసుకొని చెల్లించలేదన్నారు. అయినా బ్యాంక్ అధికారులు మౌనం వహించారన్నారు. కర్నూలులో గత రెండు రోజుల క్రితం భూమా అఖిలప్రియ ఇంటి వద్ద బ్యాంక్ అధికారులు డబ్బులు కట్టాలని నానా హంగామా చేసి గందరగోళం సృష్టించారన్నారు. ఇదే పద్దతి అందరి ఇళ్ళ వద్ద చేసి వసూలు చేయాలన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట వద్ద వున్న ఎమ్మెల్సీ పదవి కల్గిన ఓ నాయకుడు 800 కోట్లు ఎగేశారన్నారు. అంతేకాకుండా ఆర్థికమంత్రికి శాలువ, పుష్పగుచ్ఛం ఇచ్చి ఆ ఫోటోను ఆర్‌బిఐ గవర్నర్‌కు పంపి రాజకీయం చేసే వారిపై కూడా చర్యలు చేపట్టాలన్నారు. దళిత, గిరిజనులకు రుణాలు ఇవ్వకుండా పేదలను అణిచివేసే బ్యాంక్ అధికారులపై చర్యలు చేసట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రహ్మయ్య, శ్రీను, వాసు, విజయరత్నంలు పాల్గొని మాట్లాడారు.

## ప్రభుత్వ పదకాలపై ప్రజలలో అవగాహన కల్పించండి



**జలదంకి, డిశంబర్17, ప్రభాతవార్తః** పేదవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక పదకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న క్రమంలో వాటిపై ప్రజలకు పూర్తిఅవగాహనకల్పించి చైతన్యపరచాల్సిన అవసరం ఎంతైనా వుందని కావలి డివిజన్ అభివృద్ధి అధికారిణి కనకదుర్గాభవాని పేర్కొన్నారు. శనివారం మండలపరిధిలోని కేశవరంజమ్మలపాళెం సచివాలయాలను ఆమె పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై అరాతీశారు. రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతు అర్హులందరికి ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. అదేసమయంలో పదకాలు అమలుతీరు అందరికి తెలియాలని అన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు వున్నారు.

## ఎం.ఎల్.ఎ మద్దతుతోనే పచ్చనిపైరు ద్వంసం



**జలదంకి, డిశంబర్17, ప్రభాతవార్తః** జలదంకి మండలం గోపన్నపాళెం రైతు ఎదురూరి.రామిరెడ్డి పొలంలోని పైరును సర్పంచ్ వర్గీయులు ఉదయగిరి ఎం.ఎల్.ఎ మేకపాటి చంద్రశేఖరెడ్డి మద్దతుతోనే ద్వంసంచేశారని అఖిలపక్షనేతలు ఆరోపించారు. గురువారం అర్ధరాత్రి పచ్చనిపైరును సర్పంచ్ గ్రూపు ట్రాక్టర్‌తో తొక్కించారని రైతు పోలీసులకు ఫిర్యాదు చేసిన వైనం విధితమే ఈక్రమంలో ఎ.పి రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేలమూరి.శివశేఖరరెడ్డి, ఎ.పి వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు డమ్ము.దర్గాబాబు, సి.పి.ఎం వ్యవసాయ కార్మికసంఘ నేత మేలంగి ఆంతోనిబాబులు శనివారం గ్రామానికి వెళ్ళి పైరును పరిశీలించారు. ఇది ముమ్మాటికి దుర్మార్గపు చర్యని అన్నారు. బలిజేపల్లి మాట్లాడుతు బాదిత రైతు వై.సి.పికి ఓటువేయడమే తనుచేసిన తప్పుగా అభివర్ణించాడు. ఎం.ఎల్.ఎ మేకపాటి నిందుతులకు కొమ్ముకాస్తున్నారని అన్నారు. పల్లెల్లో ఇటువంటి మంచివికావని పెదవివిరిచాడు. తక్షణమే ఎం.ఎల్.ఎ పైరును పరిశీలించి రైతుకు న్యాయం జరిగేలా చేయడమేకాకుండ దీనిక పాల్పడిన దోషులపై చర్యలుతీసుకునేలా చేయాల్సిన అవసరం ఎంతైనావుం దన్నారు. శివశేఖరరెడ్డి మాట్లాడుతు రాయలసీమ సంస్కృతి ఉదయగిరి నియోజకవర్గంలోనా అంటూ ఆశ్చర్యం వ్యక్తంచేశాడు. ఇది వేళ్ళూనుకోకముందే పోలీస్, రెవెన్యూవారు తక్షణం స్పందించాల్సిన అవసరం వుందన్నారు. దోసులను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. ఆంటోనిబాబు మాట్లాడుతు వ్యక్తిగత కక్షలనేపద్యంలో వరిపైరును నాశనంచేయడం అన్యాయమన్నారు. దోషులను కాపాడే ప్రయత్నం మానుకొని శిక్షించాలని అన్నారు. అలాకాని పక్షంలో రైతులతో కలసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## రత్నం పాఠశాలలో ఆకట్టుకున్న ఎగ్జిబిషన్



**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త** కావలి పట్టణం లోని డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో శనివారం విద్యార్థులు నిర్వహించిన ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఆక ట్టుకుంది. విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శిం చా రు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాంబశివారెడ్డి మా ట్లాడారు. విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మకత ఇ లాంటి ప్రదర్శనల ద్వారా వెలుగులోకి వస్తుందన్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు చక్కని నమూనాలను ప్రదర్శించి ప్రతిభను చాటిచెప్పారన్నారు. తమ స్కూలు డైరెక్టర్లు డాక్టర్ కృష్ణ కిషోర్, వా సంతి కిషోర్ మార్గదర్శ కత్వంతో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతిఏటపోటీలు, ప్రదర్శనలు నిర్వహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యం.యల్.యన్.ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను మరచి "పవన్" నామ స్మరణ చేస్తున్నారు



**నెల్లూరు, డిసెంబరు17 ప్రభాతవార్త-విద్య:** జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నామ సర్మణచేస్తూ మ మెలేజీని పెంచుకునే నీచ రాజకీయాలను చేస్తున్నారని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుగుల కిషోర్ పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నామని బాకాలు ఊదుతున్న జిల్లాలోని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. పెళిల్లు, పెద్దమనుషుల కార్యాలకు వెల్లి అదే గడపగడవకు ప్రభుత ్వం కార్యక్రమనని ముఖ్యమంత్రిని మెసగిస్తున్నారని దుయ్యబట్టారు. ఇసుక, రియల్ ఎస్టేట్, దందాలు వంటి కార్యక్రమాలు చేపడతూ అవినీతికి పాల్పడుతున్న ప్రసన్నకు తమ అధినేతను విమర్శించే స్థాయి లేదన్నారు. అలాగే సర్వేపల్లి ఎమె ్మల్యే ప్రస్తుత వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవరద్‌రెడ్డి కూడా తమ అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది మంచి పద్దతి కాదన్నారు. ఎన్నికల సమయంలో చీఫ్‌లిక్కర్ అందిచి సొంతం పార్టీ కార్యకర్తల ప్రాణాలు పొయ్యేలా చేసిన కాకాణికి తమ అధినేత గుర్తించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఆ కేసుకు సంబందించిన సాక్ష్యాలు సాక్షాతూ కోర్టునుండి మాయమయ్యాయంటే ఆయన చేతి వాటం ఎంత బాగుందో అర్ధమౌతుందన్నారు. వైకాపా పాలనలో అన్నీ వర్గాల ప్రజలు పూర్తిగా ఇబ్బందులకు గుర్తి అవుతున్నారని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డ ికే దక్కుతుందన్నారు. ఇటువంటి నీతి మాలిన రాజకీయాలు చేసే వైకాపా నాయకులు తమ అధినేతను విమర్శించటం హాస్యాస్పదమన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాలకు కనీసం 7 స్థానాకలు కూడా వైకాపా సాధించలేదని, భవిష్యత్ జనసేనదేనని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయుకలు పూసల లక్ష్మి, అమీన్, రాజా, హేమంత్ యాదవ్, షాజహాన్, వెంకటేష్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత పాలన కాదు అరాచకపు పాలన



**వింజమూరు, డిసెంబర్16ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ పాలనలో అరాచక పాలన కొనసాగుతుందని , శాంతియుత పాలన మచ్చుకైనా కనిపించడం లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొను ్నబోయిన చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. వింజమూరులోని టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడి మూడున్నరసంవత్సరాలు పూర్తయినా అభివృద్ధి శూన్యమని, అరాచక పాలన ఉందన్నారు . ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు గద్దె దించాలా అని ఎదురుచూస్తున్నా రన్నారు. శుక్రవారం మాచర్ల నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్రంలో ' ఇదేం ఖర్మ 'కార్యక్రమాన్ని చేపడుతున్న క్రమంలో వైసిపి గూండాలు తెగబడిపోయి అరాచకాన్ని సృష్టించారన్నారు. రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకువచ్చిన కంపెనీలు ఈ పాలన చూసి పక్కరాష్ట్రాలకు వెళ్ళి పెట్టుబడులు పెడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేవలం సంక్షేమ పథకాలు గెలిపిస్తాయనే ఉద్దేశంతో పాలన సాగిస్తున్నారే తప్ప అభివృద్ధి వైపు దృష్టి సారించడం లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోజరుగుతున్న పాలన చూసి ప్రజా స్వామ్యం ఉందా లేదా అన్న సందేహం కలుగుతుందన్నారు .డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరించి పాలన చేయాల్సిన ప్రభుత్వాలు ఈ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్నారన్న సందేహం ప్రజల్లో కలుగుతుందన్నారు. అభివృద్ధి శూన్యం కావడం ఉపాది ఉద్యోగ అవకాశాలు లేక రాష్ట్రానికి ఆదాయ వనరులు కూడా తగ్గాయన్నారు . ఉదయగిరి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి శూన్యమన్నారు. ఆత్మకూరు, వింజమూరు, సంగం, కలిగిరికి వచ్చే రహదారులు పెద్ద పెద్ద గుంటలు ఏర్పడినప్పటికీ ఈ ప్రాంత శాసనసభ్యులు కనీసం గుంటలు పూడ్చలేని దుస్థితిలో ఉందన్నారు . రహదారులను బాగుచేయలేని ప్రభుత్వం మూడురాజధానుల పేరిట ప్రకటనలు గుప్పించడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ఇటీవల కాలంలో 175కి 175 సీట్లు సాధిస్తామనే భ్రమలో ఉన్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశంపార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసులు యాదవ్, కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, కె.శ్రీనివాసులునాయుడు , కొండపల్లి వెంకటేశ్వర్లు, యన్నం రామచంద్రారెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు యాదవ్, చీకుర్తి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలు అందించాలి



**వింజమూరు, డిసెంబర్16ప్రభాతవార్త:** వాహనదారులకు ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా నాణ్యమైన సేవలు అందించాలని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వింజమూరు మండలం చంద్రపడియ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిత ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరో అతిథి భారత పెట్రోలియం టెరటరి మేనేజర్ మనోజ్‌కనరిల్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూస్థాన్ పెట్రోల్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఫిల్లింగ్ స్టేషన్‌లో నాణ్యమైన పెట్రోల్‌ను అందిస్తామన్నారు. ఈప్రాంతంలో ఈ ఫిల్లింగ్‌స్టేషన్ ఏర్పాటు తో వాహనదారులకు , రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెంచలబాబు యాదవ్, వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, ఉదయగిరి మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, ఉదయగిరి జడ్పీటిసి సభ్యులు రామాంజనేయులు , టిడిపి జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, దంతులూరి వెంకటేశ్వరరావ్, యన్నం రామచంద్రారెడ్డి, కోడూరు నాగిరెడ్డి , కిస్తీపురం సర్పంచ్ దాట్ల రమణారెడి ,బుక్కాపురం సర్పంచ్ చెరుకూరు రసూల్ , కాంగ్రెస్ పార్టీనాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, మంచాల శ్రీనివాసులు, మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, కలిగిరి మాజీ ఎంపిపి మద్దసాని వెంకటేశ్వర్లు, సూరం వినోద్, చిలకల ఖాజారెడ్డి, వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన, నాయకులు మెట్టుకూరి రామిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ,నిర్వాహకులు గణపం రమేష్‌రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు .

## అంబేద్కర్ విగ్రహం పగులకొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి



**మనుబోలు, డిసెంబరు 17 ప్రభాతవార్త** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పగులకొట్టిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని మనుబోలు గ్రామ అంబేద్కర్‌వాసులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం పగులగొట్టడాన్ని నిరసిస్తూ శనివారం మనుబోలులో ఎస్సీ నాయకులు రాయపాటి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చింతల రాజగోపాల్, చింతల వెంకటేశ్వర్లు, చింతల శ్రీనివాసులు, కనివేల మల్లికార్జున, చింతల పుల్లయ్య, పుట్ట మస్తాన్ తదితరులు పాల్గొని ఈ చర్యని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ప్రీక్రిస్మస్ వేడుకల్లో నోయల్‌రాజ్ జన్మదిన వేడుకలు



**కావలి రూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త** కావలి తుఫాన్‌నగర్‌లోని ఆల్మైటీ బాప్టిస్ట్ చర్చి నందు శనివారం స్విఫ్ట్ టీమ్ ఆధ్వర్యంలో అన్ని చర్చిల సంఘ పాస్టర్లు, క్రైస్తవ నాయకుల సమక్షంలో ప్రీక్రిస్మస్ వేడుకల్లో అమెరికా దేశంలో వున్న అకెర్మన్ కంపెనీ అధినేత నోయల్‌రాజ్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వంద మంది దైవసేవకుల మధ్యలో కేక్‌ను కట్ చేశారు. కావలిలోని సుచేతానగర్‌లో 200 మంది పేదలకు వస్త్రదానం చేశారు. స్విఫ్ట్ టీమ్ డైరెక్టర్ పాడేటి థామస్, కోఆర్డినేటర్ డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ కొప్పోలు చంద్రశేఖర్, రెవరెండ్లు, పాస్టర్లు ఆకుల ఏసుబాబు, సలగల రాజమోహన్, డాక్టర్ జోనాథన్, వరప్రసాద్ యోహాను, సంఘ కాపరి ఈదురు జయపాల్, కన్వీనర్ జి.రాజేష్, నోయల్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఇంకా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ నూతన గీతాన్ని పాడేటి థామస్ దావీదు పట్టణమందు రక్షకుడు అనే పాటను ఆవిష్కరించారు.

## సంగం హైస్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన



**సంగం డిసెంబర్ 17 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని ఎంపిపి కంఠాబత్తిన పద్మవతమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంఇఒ జానకిరామ్, సర్పంచ్ రమణమ్మ ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా వచ్చిన వారు విద్యార్ధులు తయారు చేసిన సైన్స్ ప్రయోగాలను తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి అప్పాజి, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వే త్వరితగతిని పూర్తి చేయండి



**ఉదయగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గుడినరవ పంచాయితీలో ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి అఖస్మికంగా సచివాలయాన్ని తనీఖి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వేను సమీక్షించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్‌ను, విఆర్‌ఒను గుడినరవ పంచాయితీలో భూ రీసర్వేపైన రైతుల నుండి ఏమైనా అభ్యంతరాలు వచ్చాయా అని ఆరా తీశారు. ఉదయగిరి తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డితో కలిసి పక్కనే వున్న పొలాలలోకి భూ సర్వేను చేయించారు. అక్కడే ఉన్న కొంతమంది రేషన్ బియ్యం మీద కొన్ని సమస్యలు లేవనెత్తగా తహసిల్దారుకు చెప్పి పరిష్కరించారు. అనంతరం ఉదయగిరిలోని తహసిల్దారు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారుకు, విఆర్‌ఒలకు. సర్వేయర్లకు భూ రీసర్వే త్వరితగతిని నిర్వహించాలని వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించుకొని ముందుకు పోవాలని సూచించారు. అనంతరం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా వైసిపి క్యాంపు ఆఫీస్‌లో కలవడం జరిగింది.

## ప్రసన్న ఎమ్మెల్యే కావడం రైతు దురదృష్టకరం



**కొడవలూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త:** డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో శాసన సభ్యులుగా నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి కొనసాగడం నిజంగా రైతు దురదృష్టం పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అని పేర్కొన్నారు. మాండూస్ తూఫాన్ ప్రభావంతో డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో రైతాంగంకు తీవ్ర నష్టం వాటిల్లిందని పరిశీలనలో భాగంగా కొడవలూరు మండలంలోని దామేగుంట, బసవాయపాలెం గ్రామ పంచాయితీని శనివారం పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూఫాన్ తూఫాన్ ప్రభావంతో నష్టపోయిన పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. కాబట్టి రైతులకు ఆత్మధైర్యం, బరోసా పెంపొందిచడం కోసం మరియు ప్రభుత్వ వైఫల్యం చూపడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రైతులు వేసిన నారు మడులు, పొలాలు నీట మునగటానికి ముఖ్య కారణం కాలువలు తవ్వకపోవడం అని తెలిపారు. గత సంవత్సరం ఎఫ్డిఆర్ నిధులు లను సుమారు 80 కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, ఇందుకూరు పేట కన్వీనర్ రావిళ్ల వేరేంద్ర చౌదరి, జెడ్పిటీసీ గరికపాటి రాజేంద్ర, చక్క మధన్‌మోహన్, పోలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, దయాకర్‌రెడ్డ, వెంకటరమణారెడ్డి జోన్నా శివకుమార్, చెముకుల వెంకయ్య, మాగుంట సతీష్‌రెడ్డి, కరకటి మల్లికార్జున్, నాశం ప్రసాద్, మనోహర్‌రెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం



**కోవూరు,డిసెంబరు 17 ప్రభాతవార్త :** కోవూరులోని బైనాసన్స్ కళ్యాణ మండపం ప్రాంగణంలో శనివారం ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరు పడుగుపాడు సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సభ్యులకు ఘనంగా శాలువా, పూలమాల మెమెంటోలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, కార్యదర్శి రమణయ్యలు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు సీనియర్ సిటిజన్ కౌన్సిల్ నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. ఇటువంటి వృద్ధుల దినోత్సవం సందర్భంగా 75 సంవత్సరాలు దాటిన విశ్రాంత ఉద్యోగులను సన్మానించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని సంస్థ కోశాధికారి వీరభద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు దశరథరామయ్య, జాయింట్ సెక్రటరీ ఈశ్వరయ్య, సభ్యులు రమణయ్య, జయరామయ్య, పెంచల్‌రెడ్డి, శేషయ్య, రవి, వెంకయ్య, రామ్మూర్తి, పుల్లయ్యలు ఉన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**బుచ్చి డిసెంబర్ 17 ప్రభాతవార్త** బుచ్చిరెడిపాళెంలోని గుత్తికొండ శ్రీరాములు డిగ్రీకాలేజి నందు రెడ్ క్రాస్ సంస్ద (నెల్లూరు) వారి ఆద్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిఆర్ రఫీ అహ్మద్ మాట్లాడుతుఅన్ని దానములలో కల్లారక్తదానం చాలా గొప్పదని అన్నారు. రక్తదానం వల్ల పాత రక్తం పోయి కొత్త రక్తం వస్తుందని చెప్పారు. కొత్త రక్తం రావడం వల్ల బి.పి వచ్చే అవకాశం ఉండదు, రక్తదానం చేసిన వారు ఆరోగ్య వంతులుగా హుషారుగా ఉండే అవకాశం ఉం టుందని అన్నారు. దాతలు ఇచ్చిన రక్తాన్ని రెడ్ క్రాస్ సంస్ద నందు నిలువ వుంచి గర్బవతులకు ,కాళ్ళు చేతులు తెగి రక్తం పోయిన వారికి ఈ రక్తం ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం వల్ల బ్లెడ్ గ్రూప్ కూడా తెలుస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిఫల్ ఎ.వి చిరంజీవి, రెడ్ క్రాస్ సంస్ద స్టాప్ స్వప్న, చెంచులక్ష్మి, సంతోష్‌కుమార్, మహేష్‌రెడ్డి, మల్లికార్జున, ఎన్.ఎస్.ఎస్.పి.ఒ .ఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి, కె అంకయ్య పాల్గోన్నారు.

## ఆర్‌ఎస్‌ఆర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సదస్సు



**బిట్రగుంట, డిసెంబరు 17 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సిఎస్‌ఇ, ఎఐఅండ్‌డిఎస్ బ్రాంచి నందు చదువుతున్న విద్యార్థిని, విద్యార్ధులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్ మీద ప్రత్యేక సదస్సు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి తెలిపారు. ఈ సదస్సులో జెఎన్‌టియు అనంతపూర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.పి.శివకుమార్ మాట్లాడుతూ ఎఐ, మిషన్ లెర్నింగ్ భవిష్యత్‌లో విద్యార్ధులకు ఎలా ఉపయోగపడుతుంది, ఉద్యోగ అవకాశాలు ఎలా వుంటాయి, ఎలాంటి ఎంఎన్‌సి కంపెనీలు ఈ కోర్సును ఆఫర్ చేస్తున్నాయి అనే విషయాలపై వీడియోల ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలిపారన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులు హాజరైనారని వారితో పాటు సిఎస్‌ఇ హెచ్‌వోడి ప్రొఫెసర్ కె.రమేష్, ఎఐఅండ్‌డిఎస్ హెచ్‌వోడి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ అధికారి మహేష్‌రెడ్డి, ఎంబిఎ హెచ్‌వోడి మాల్యాద్రిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారని తెలిపారు.

## జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు,డిసెంబరు 17 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో అమలు ఏస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి తెలిపారు. కోవూరు మండగలం పాటూరు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించేలా ఈ పథకంలో అనేక మార్పులు తెచ్చారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన మెనూను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మస్తానయ్య, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలి



**కోవూరు,డిసెంబరు 17 ప్రభాతవార్త :** కళాశాల విద్యార్ధులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలపై కూడా దృష్టి సారించాలని జడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం చదువే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై. లక్ష్మీప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి, జెడ్పీటీసీ శ్రీలతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కె. ప్రసాద్, ఎన్. సాయి తదితరులు ఉన్నారు.

## ఘనంగా వృద్ధుల దినోత్సవం



**కోవూరు,డిసెంబరు 17 ప్రభాతవార్త :** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోవూరు శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖకు సంబంధించిన సల హాదారుడైన పోకూరు సుబ్బయ్య(84) దంపతులను , వీరితో పాటు విశ్రాంత సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మధుసూదన్‌రావు దంపతులను వాలువా, పూలమాల మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ తమ సంఘం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పెద్దలను సన్మానించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని కార్యదర్శి జయరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గిరికుమార్, ఏ. వెంకయ్య, అసోసియేషట్ అధ్యక్షులు షాన్‌వాజ్ బేగం, సంయుక్త కార్యదర్శి టి. రమణయ్య, తదితరులు ఉన్నారు.

## నర్సింగు కళాశాలలో పోస్టుల భర్తీకి చర్యలు

**నెల్లూరు డిసెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఉన్న నర్సింగు కళాశాలలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, క్లాస్ రూమ్ అటెండర్ తదితర ఉద్యోగాలకు ఔట్‌సోర్సింగు పద్ధతిలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కోమలమ్మ శనివారం ఒ ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 19 నుండి 28వ తేదీలోపు పూర్తి చేసిన దరఖాస్తులను తమ కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్‌లో ఇవ్వాలని కోరారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం అభ్యర్థులు ఎస్పీఎస్‌ఆర్‌నెల్లూరు.ఏపి.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలన్నారు.

## ఈ నెల 20న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** విద్యార్థుల వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన జరిగే విద్యాసంస్థల బంద్‌ను అన్ని వర్గాలు సహకరించి విజయవంతం చేయాల్సిందిగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఎ) జిల్లా కార్యదర్శి సర్దార్, షఫీ ఖాన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ప్రెస్ క్లబ్‌లో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 7 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ నేటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను పూర్తి స్థాయిలో సరఫరా చేయలేదని ఆయన ఆరోపించారు. అర్హులైన కొందరు పేద విద్యార్థులకు అందజేస్తున్న ఫీజు రీఎంబర్స్ మెంట్ కూడా సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. తాము చేయబోతున్న జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విషయాన్ని ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మనోజ్, కిరణ్ పాల్గొన్నారు.

## పూర్తి స్థాయి రికార్డులు అందించాలి



**సైదాపురం, డిసెంబరు 17, పభాతవార్త:** మండలంలో 2021 -22 సంవత్సరానికి గాను ఈ నె 26వ తేదీ నుంచి జరగనున్న సోషల్ ఆడిట్‌కు అధికారులు పూర్తి స్థాయిలో రికార్డులను అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందికి శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పని చేసి బదిలీపై వెళ్లిన ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ ఆడిట్ జరగనందున పూర్తి స్థాయి రికార్డులు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మురళీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మానందరెడ్డిపై దాడి దారుణం

**నెల్లూరు డిసెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గంలో ఆ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జూలకంటి.బ్రహ్మానందరెడ్డిపై వైసీపీ రౌడీ మూకలు పోలీసుల సహకారంతో టీడీపీ కార్యకర్తలపై దాడి చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జలదంకి.సుధాకర్ విమర్శించారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ఏర్పడిన నాటి నుండి అరాచకాలు పెరిగిపోయాయన్నారు. దాడి చేసిన వైసీపీ నాయకులను వదిలేసి టీడీపీ వారిపై లాఠీ చార్జ్ దుర్మార్గమన్నారు. టీడీపీ వారి కార్లు తగలబెట్టడమే కాకుండా వారి కొట్టడం చూస్తూంటే పోలీసులు రాష్ట్రంలో ఉన్నారా అనే అనుమానం కలుగుతోందన్నారు. టీడీపీ నాయకులను అరెస్టు చేయడం ఏమిటని విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని జలదంకి డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు.

## క్లీన్ ఆంధ్రప్రదేశ్ నినాదంతో భారీ ర్యాలీ



**ఆత్మకూరు,డిసెంబర్16ప్రభాతవార్త:** ఆత్మకూరులో శనివారం క్లీన్ ఆంధ్రప్రదేశ్ నినాదంతో మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ బస్టాండు వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడక నిషేదం, ప్రనధానంశంగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిల్ కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, పట్టణ ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరై నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ శివశంకర్, మున్సిపల్ వైస్ చైర్మెన్లు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సర్ధార్, మున్సిపాల్టీ ఆర్ఐ ఖాసింబాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, స్వచ్ఛందసంస్థల కార్యకర్తలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ పథకాలపై అవగాహనా సదస్సు



**నెల్లూరు టౌన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** నగరంలోని అంబేద్కర్ భవన్ నందు జిల్లాలోని ట్రాన్స్‌జెండర్లతో వారికై ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాల మీద అవగాహనా సదస్సును విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.నాగరాజకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులునాయక్, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎ.సురేష్‌కుమార్, జిల్లా బీసీ మరియు ఎస్సీ సంక్షేమ అధికారి వెంకటయ్య, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేమారెడ్డి, డీఆర్‌డీఏ, మెప్మా మరియు రెవెన్యూ తదితర అధికారులు పాల్గొని ట్రాన్స్‌జెండర్ల అభివృద్ధి కొరకు ప్రభుత్వం వారు చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను తెలిపి వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఇంకా ప్రభుత్వం వారు ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేకించి పింఛను, బియ్యం, ఓటరుకార్డులు మరియు గుర్తింపు కార్డులు ఇస్తుందని, అవి పొందాలనుకునే వాళ్లు సమీపంలోని సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. త్వరలో జిల్లాలోని హిజ్రాలకు వారి స్వయం ఉపాధికై దోహదపడు బ్యూటీషియన్ తదితర కోర్సుల యందు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని శాఖ సహాయ సంచాలకులు తెలిపారు. ఇంకనూ కార్యక్రమంలో హిజ్రా సంఘాల నేతలు పాల్గొని ప్రభుత్వం వారు తమ అభివృద్ధికై అమలు చేస్తున్న పథకాలు మరియు వారి సంరక్షణకు తీసుకున్నటువంటి చర్యలకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హిజ్రాలకు ఆధార్‌కార్డు నమోదు మరియు సవరణలకు మొబైల్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

## శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయికి గంట బహుకరణ



**బుచ్చి డిసెంబర్ 17 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వా మి,కామాక్షి తాయి అమ్మవారికి నూతన గంటను భక్తులు బహుకరించారు. హైదరాబాద్‌కి చెందిన గాయిత్ర మ్మ,వారి స్నేహితులు దొవల్ల వినయ్, నరేంద్రరెడ్డి, వారి కుమారుడు శ్రీనివాస్ అభిషేక్ ఉభయకర్తలుగా వ్యవహా రించారు.దేవస్దాన చైర్మన్ పుట్టాలక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు ,దేవస్దాన కార్యనిర్వ హ ణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు ముంగర శివకుమార్, గుంటూరు కామేశ్వరీ, అర్చకులు, వేదపండితులు, ధార్మిక సెక్యూలర్ ఔట్ సోర్సి ంగ్ సిబ్బంది పాల్గోన్నారు.

## 2024లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డే



**సీతారామపురం డిసెంబర్ 17 ప్రభాతవార్త** రాబోయే 2024 ఎన్నికలలో ఉదయగిరి నియెజకవర్గంలో వైసిపి గెలుపుకోసం పూర్తి స్దాయిలో కృషి చేద్దామని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి పరిశీలకులు కొడవ లూరు ధనుంజయరెడ్డి పేర్కున్నారు. శనివారం ఆయన భైరవకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అ నంతరం మండలంలోని పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులతో ఆయన విడివిడిగా సమావేశాలు నిర్వ హించారు.సీతారామపురంలో రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ సీతారామపురం బిట్-1 ఎంపిటిసి పి.సి అల్లూరు రాజు నివాసంలో అసంతృప్తి నేతలతో సమావేశం నిర్వహించారు. అసంతృప్తి లందరు మండ లంలో తమకు ఎదురౌతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు.వాటిని త్వరలో పరిష్కరిస్తామని ధనుంజయరెడ్డి హామి ఇచ్చారు.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడమే మన ప్రధాన లక్ష్యమని నాయకులకు దిశానిర్దేశం చేశారు. బూత్,సచివాలయం,కన్వీనర్ల నియామకాలు,ఇతర పార్టీ కార్యక్ర మాలపై చర్చించారు. ప్రజలందరు ఏకపక్ష నిర్ణయంతో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సిద్దండా ఉన్నారని అన్నారు. మండల గ్రామ, స్దాయి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలు,పార్టీ కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు.ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ సీతారామపురం బిట్-1 ఎంపిటిసి పి.సి అల్లూరు రాజు ,చిన్న నాగంపల్లి సర్పంచ్ మునగాల రామచంద్రారెడ్డి,అయ్యవారిపల్లి సర్పంచ్ బుగ్గయ్యయాదవ్, మాజీ ఎంపిపి నేలటూరు అబ్రహాం,మాజీ సొసైటీ అద్యక్షులు చింతంరెడ్డి సుబ్బారెడ్డి,వెంకటరెడ్డి,వెంకటేశ్వర్లురాజు, నవీన్, తదితరులు పాల్గోన్నారు.

## జనవరి నుండి అవ్వాతాతలకు పెన్షన్ 2,750 రూపాయలు



**బిట్రగుంట, డిసెంబరు 17 ప్రభాతవార్త** వచ్చే ఏ డాది జనవరి నుండి వృద్దులకు, ఒంటరి మహి ళలకు, వితంతువులకు సామాజిక భద్రతా పెన్షన్ నెలకు 2 వేల 750 రూపాయలు అందించనున్న ట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం పాతబిట్ర గుంటలో శనివారం నిర్వహించిన 67వ రోజు గడ పగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వృద్దులు, ఒంటరి మహిళలు, వితంతువులకు సామాజిక భద్రత పెన్షన్ నెలకు 2వేల నుండి 3వేల వరకు పెం చుతామని తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దశల వారీగా అమలు చేస్తున్నారన్నారు. గత మూడున్నర సంవత్స రాలుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ని సంక్షేమ పథకాల అమలులో అగ్రగామిగా నిలబెట్టారన్నారు. రాష్ట్రంలో అమలయ్యే ప్రతి పథకంపై ఇతర రాష్ట్రాలు కూడా వాటిని ఆదర్శంగా తీసుకొని అధ్యయనం చేసి అమలు చేస్తున్నాయన్నారు. కొండబిట్రగుంట దేవ స్థానాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలు దాతల నుండి నిధులు సమకూర్చి అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొండబిట్రగుంట దేవస్థానం మాస్టర్ ప్లాన్ పూర్తిగా అమలైతే రెండో తిరుమలగా చరిత్ర పుటల్లో ఎక్కుతుందన్నారు. అంతకుముందు ఆయన తన పర్యటనలో భాగంగా పాతబిట్రగుంట వంటేరు చినబాబుల్‌రెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. విద్యా ర్థులు, ఉపాధ్యాయులు ఆయనకు స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వారికి వివ రించి కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు తెచ్చేందుకు విద్యార్థులు పోటీ పడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కూరపాటి మాధవరెడ్డి, ఎంపిడివో ఆర్.గోవిందరావు, వైసిపి నేత కర్తం పార్దసారధరెడ్డి, పలువురు అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## జిల్లా స్దాయికి ఎంపికైన సైన్స్ ప్రాజెక్టు



**సంగం డిసెంబర్ 17 ప్రభాతవార్త** సంగం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శ నలోమండలంలోని గాందీజనసంఘం హైస్కూల్ విద్యార్దులు తయారు చేసిన ప్రయోగం జిల్లా స్దాయికి ఎంపికైం ది.సుధీర్ టీంతయారు చేసిన హైడ్రాలిక్ జెసిబి ప్రాజక్టు నమూనా జిల్లాకి సెలెక్టె కావడంతో ప్రయోగాన్ని తయారు చేసిన విద్యార్దులుని పాఠశాల ప్రధానోపాధా ్యయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఓవెల్ మినర్వా పాఠశాలలో ఘనంగా సైన్స్ లాంచర్




**కావలి రూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఓవెల్ మినర్వా పాఠశాలలో అకాడమిక్ కర్యులంలో భాగంగా సైన్స్ లాంచర్-2 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ నేడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చేస్తుందని తెలిపారు. కరోనా విపత్క రమైన పరిస్థితులలో వాక్సిన్‌ను కనుగొని ప్రపంచ దేశాలకు వాక్షిన్ అందజేసి దేశం యొక్క ఔనత్యాన్ని చాటి చెప్పడం జరిగిందన్నారు. విజ్ఞాన రంగంలో భారత్ సూపర్ పవర్ దేశంగా తయారవుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. విద్యార్థి దశ నుండే విజ్ఞాన మేధస్సును పెంచుకోవడం కొరకే ఈ సైన్స్ లాంచర్ నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 28వ తేది జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా సైన్స్ గెలాక్సి ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాటర్ రీసైక్లింగ్, ఎనర్జీ కంజర్వేషన్, వైర్‌లెస్ ఎనార్జి ట్రాన్సిమిషన్, హోం లేసర్ సెక్యూరిటీ అలారం తదితర నమూనాలను ప్రదర్శించారు. సైన్స్ కన్వీనర్‌భాస్కర్,శివయ్య, కోకన్వీనర్ సుమలత, ఇన్‌చార్జ్‌లు సుకుమార్, దివ్య,ఎజిబి వినోద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసిలను రాజ్యాధికారము చేయడమే లక్ష్యం



**వెంకటాచలం డిసెంబర్ 17 ప్రభాతవార్త** స్వాతంత్ర్య భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా బీసిలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంత్రులు,ఎమ్మెల్సీ లు,మేయర్లు,మునిషిల్ చెర్మన్‌లు ఎక్కువ శాత రిజర్వేషన్ కల్పించి,బీసిలను రాజ్యాదికారము వైపు అడుగులు వేయించారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి తెలిపారు.మండల పరిదిలోని చెముడుగుంట పంచాయతీలోని బురాన్‌పుర్ గ్రామానికి చెందిన మాజీ రూరల్ జడ్పిటిసి సభ్యులు సీనియర్ నాయకుడు రాచాల రవికూమర్ యాదవ్ టిడిపి పార్టీ నుంచి వైసిపి పార్టీలో మంత్రి కాకాణి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు ఆద్వర్యంలో శనివారం పార్టీలో చేరారు.రవికూమర్ యాదవ్‌కు మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పార్టీ కండవకప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.అనం తరం మంత్రి కాకాణి మాట్లడుతూ రాష్ట్రంలో ఉన్న 26 మంది మంత్రుల్లో బీసికి చెందిన 11 మంది మం త్రులు ఉన్నారన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీఠ వేయటం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చూసి యువత,పార్టీ వైపు ఆకర్షితుల వురన్నారు.అబివృద్ది సంక్షేమా రెండు కళ్ళుగా ప్రజల సంక్షేమం కోసం అనేక పదకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.కష్టపడి పని చేసిన కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని వెల్లడించారు.అనంతరం రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్‌రావు మాట్లడుతూ సామజీక విప్లవానికి నాది పలకలాని ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాలోని నగదు జమ చేయటం జరుగుతుందన్నారు.2024 ఎన్నికల్లో మళ్లీ .జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయలన్నారు.బురాన్‌పుర్ నుంచి రాచాల ఆద్వర్యంలో మోటర్‌బైక్ ర్యాలీగా మంత్రిని శ్రీడ్స్ కళ్యాణ మండపము తీసుకోని వచ్చి ఘన స్వాగతం పలికారు.ఈకార్యక్రములో సెంట్రల్ భ్యాంకు మాజీ చెర్మన్ అనం విజయకూమర్‌రెడ్డి,మాజీ గూడూరు మునిసిల్ చెర్మన్,సర్వేపల్లి నియోజక వర్గ పరిశీలకురాలుచ కోడూరు కల్పలత,కోటేశ్వర్‌రెడ్డి,జిల్లా మండల ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి,వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య,కుంచె రమేష్,సూరి,సర్పంచ్ రాములమ్మ,సర్వేపల్లి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## వాలంటీర్ల చిటికెన వేలుకు పనికిరాని ' చంద్రబాబు నాయుడు '



**కొడవలూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త:** వాలంటీర్ల చిటికెన వేలుకు పనికిరాని ' చంద్రబాబు నాయుడు ' అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అందజేయడమే లక్ష్యం గా కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి కొడవలూరు మండలం, నార్తురాజుపాలెం గ్రామ పంచాయితీ 2వ సచివా లయం పరిధిలో శనివారం స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో మరియు మండల అధికారులతో కలసి ప్రతి ఇంటింటకు వెళ్లి, వైఎస్ఆర్ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, లబ్ధి వివరాల కరపత్రాలు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ 41 సచివాలయాల పరిధిలో ఉన్న 43,120 గడపలు తిరిగటం జరిగిందన్నారు. ప్రజలందరు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలతో లబ్ధిపొంది, ఆనందంగా ఉన్నారు అని, ఇది ఒక గోప్ప కార్యక్రమం అని, ప్రజలు వారిని స్వాగతిస్తున్నారు అని పేర్కొన్నారు. జలజీవన్ వి ఎషన్ పథకం ద్వారా మండలంలో 4కోట్ల 74లక్షల 50వేల రూపాయలతో 20 ఓవర్ హెడ్ ట్యాకులు పైప్‌లైన్‌లతో శ్యాక్షన్ అయినట్లు త్వరలోనే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ముఖ్యమంత్రికి జగన్మోహన్‌రెడ్డికి మంచిపేరు రావాలి, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సచివాలయ వ్యవస్థ మరియు వాలంటీర్ల వ్యవస్థ ,అధికారులు అద్భుతంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. వాలంటీర్లు బాగా పని చేస్తున్నారని ' చంద్రబాబు నాయుడు ' ఎన్ని డ్రామాలు వేసిన, మా వాలంటీర్లను, సచివాలయ వ్యవస్థను, మా నాయకులను, కార్యక ర్తలను ఏమీ చేయలేమన్నారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నల్లపరెడ్డి , మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, సరోజనమ్మ, తహసీల్ధారు రమాదేవి, ఎంపిడీఓ సుబ్ర హ్మణ్యం, ఎస్సై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్ధసారధి, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఓ వసంతకుమారి, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, ఎఓ లక్ష్మీ, ఆర్‌ఐ మల్లికార్జున్, రాజుపాలెం విఆర్‌ఓ దుర్గప్రసాద్, కార్యదర్శి జాలయ్య, గ్రామ సర్పంచ్ సుప్రియ, మం డల వైసిపి నాయకులు ఇసనాక సునీల్‌రెడ్డి, నీలకఠం శ్రీధర్‌రెడ్డి, పిట్టు సూర్యనారాయణ, కాకి శ్రీని వాసులు, కాకి సుమన్, చక్కా మనోహర్, కంబాకం కృష్ణ, కరిముల్ల, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పబ్లిసిటీ ఎక్కువ.. ప్రజల సమస్యల పరిష్కారం తక్కువ



**కోవూరు,డిసెంబరు 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంపై ఆశించిన మేర దృష్టి సారించక కేవలం పబ్లిసిటీకే ప్రచారం ఇస్తూ పబ్బం గడుపుతున్నారని కోవూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఇదేమి కర్మరా బాబూ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఇచ్చే చిక్కీలకు సైతం తన ఫొటో వేసుకోవడమే కాకుండా చిక్కీకి వేసే కవర్‌కు ఎక్కువ డబ్బు అవుతుందన్నారు. రైతులకు ఇచ్చే పాసు పుస్తకాల్లో సైతం ముఖ్యమంత్రి ఫొటో ఎలా వేసుకుంటారని విమర్శించారు. గతంలో పాఠశాలకు సైతం పార్టీ రంగులు వేయించి చివరకు కోర్టులు మొట్టికాయలు వేయడంతో మరలా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి రంగులు మార్చారన్నారు. ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయమే తప్ప ఈ మూడున్నర సంవ త్సరాల కాలంలో అభివృద్ధి లేదన్నారు. కోవూరు ఎమ్మెల్యేకు నిద్ర లేచింది మొదలుకుని చంద్రబాబు నాయు డిని తిట్టడమే తప్ప ఆయన ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. రానున్నది తెలుగుదేశం పార్టీనే అని ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నవరత్నాల పేరుతో నవదోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. మాచర్ల గ్రామంలో అక్కడి నాయకుడు బ్రహ్మారెడ్డిపై వైసీపీ గూండాలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. రౌడీయిజం చేసి పరిపాలన చేస్తున్నారే తప్ప అభివృద్ధి లేదన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక రాయితీలు కల్పిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రాయితీలు తీసివేశారన్నారు. దీంతో పాటూరు చేనేత పరిశ్రమ అల్లాడిపోతుందన్నారు. అంతకుముందు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు జి. రవీంద్రరెడ్డి, ఏ. శివారెడ్డి, పి. వంశీకృష్ణ, పి. ప్రసాద్, పి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఇంతా మల్లారెడ్డి, కె. సుధాకర్‌రెడ్డి, కె. సునీల్‌రెడ్డి కృష్ణచైతన్య, బాల రవి, నాటకరాణి వెంకట్, విజయ్ కుమార్, వెంకటరమణమ్మ, హరిబాబు, గోవిందు, శ్యామ్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## నూతన ఆలయ అంకురార్పణ మహోత్సవం



**మర్రిపాడు,డిసెంబర్16ప్రభాతవార్త:** మండలంలోని చుంచులూరులో నూతనంగా నిర్మించబడిన అంకమ్మ మల్లెంకొండేశ్వర దేవాలయంలో శనివారం అంకురార్పణ జరిగింది. ఈసందర్భంగా గణపతి పూజ, గంగానయనం ,కలశస్థాపనతదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం వివిధరకాల హోమాలు, గ్రామోత్సవం తది తర కార్యక్రమాలను నిర్వహిస్తారని, సోమవారం యం త్రప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. మూడురోజులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని సుదూర ప్రాంతల నుంచి గ్రామానికి చెందిన బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

## ఈ నెల 19న చింతలదేవి ఫారమ్‌లో వేలంపాటలు



**కోవూరు,డిసెంబరు 17 ప్రభాతవార్త :** కొండాపురం మండలం , చింతలదేవి ఫారమ్‌లో ఈ నెల 19వ తేది ఒంగోలు జాతికి సంబంధించిన ఆవులు, దూడలు వేలంపాట వేసేలా చర్యలు తీసుకుంటున్నామని డీఎల్‌డీఏ చైర్మన్ విజయ్‌కుమార్ తెలిపారు. కోవూరులోని డీఎల్‌డీఏ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈ చింతలదేవి ఫారమ్‌లో ఉన్న ఒంగోలు ఆవులు 5, ఒంగోలు జాతి ఒట్టి ఆవులు 29, ఒంగోలు జాతి పెయ్యదూడలు 7, ఒంగోలు జాతి పెయ్యలు 13, ఒంగోలు జాతి కోడె దూడలు 35 బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి సోమయ్య, డాక్టర్ నరేష్, డీఎల్‌డీఏ డైరెక్టర్లు మల్లికార్జున్‌రావు, రమణయ్యలు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలకు మైనారిటీ గురుకులం విద్యార్థులు ఎంపిక



**నెల్లూరు టౌన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరం ఆటోనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మరియు గేమ్స్ లకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి తెలిపారు. హ్యాండ్‌బాల్ అండర్ 14 బాయిస్ పోటీలకు చెంచురాం, షేక్ భాకీర్, ఫిరోజ్‌లు ఎంపికయ్యారని తెలిపారు. అలాగే షటిల్ బ్యాడ్మింటన్ అండర్ 17కు హర్షద్ ఎంపికయ్యారని తెలిపారు. ఈ నలుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని, తద్వారా పాఠశాలకు మంచి పేరు తీసుకునిరావాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థుల అభినందన కార్యక్రమానికి బోధన, బోధనేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## క్లస్టర్ నేతలతో అబ్దుల్ అజీజ్ సమావేశం



**నెల్లూరు డిసెంబర్ 17, ప్రభాత వార్త-వైద్యం** నెల్లూరు రూరల్ ని యోజకవర్గంలోని క్లస్టర్-7 (26, 30)డివిజను ఇన్‌చార్జ్‌లు, ప్రధాన నాయకులు, బూత్ కన్వీనర్లతో నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శని వారం నెల్లూరు పార్లమెంటు అధ్య క్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ అబ్దుల్‌అజీజ్ సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా అ బ్దుల్‌అజీజ్ వారికి దశ దిశా నిర్దేశం చేశారు. ఆయన మా ట్లాడుతూ త్వరితగతిన ఫేస్-2 ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించు కోవాలన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని తప్పకుండా చేయాలన్నారు. కొత్తగా తయారు చేసిన గూగుల్ ఫార్మ్‌ను ఎల్ఈడి స్క్రీన్‌పై వేసి అందరికి చూపించారు. దాన్ని ఎలా నింపాలో నేర్పించారు. అందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. రూరల్‌లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసు కోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని.రమణయ్య, సురేంద్రబాబు, నెల్లూరు. శ్రీని వాసులునాయుడు, జలదంకి.సుధాకర్, సాభిర్‌ఖాన్, దయాకర్, శివాచారి, ఆషిక్, జహీర్, ఇలియాస్, త దితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు ప్రశాంతంగా సుఖమయ జీవనం సాగించాలి



**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త** పెన్షనర్లు ఎంతో ప్రశాంతంగా వుంటూ సుఖమయ జీవితం సాగించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని పెన్షనర్లను సత్కరించి మాట్లాడారు. పదవీ విరమణ చేసిన ప్రభుత్వ పెన్షనర్లను సత్కరించడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. పెన్షనర్లు ఎటువంటి ఆలోచనలకు లోనుకాకుండా జీవితాన్ని సుఖమయం చేసుకోవాలన్నారు. పెన్షనర్లకు ఎల్లవేళలా అండగా వుంటానన్నారు. కావలి ఆర్డీవో శీనానాయక్ మాట్లాడుతూ పెన్షనర్లరు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు.కావలి ఆర్డీవో శీనానాయక్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ జగజ్జీన్, అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య, పెన్షనర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి మేకపాటిని కలిసిన మావూలూరు



**ఇందుకూరుపేట డిసెంబర్ 17 ప్రభాతవార్త** మాజీ ఎంపి వైసిపి సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో రాష్ట్ర అగ్రిమిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డితో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ తో పాటు ఇందుకూరుపేట మండల పార్టీ కన్వీనర్ మావూలూరు శ్రీనివాసులురెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట,బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031